# అభివృద్ధిలో తెలంగాణ దేశానికే ఆదర్శం





కారేపల్లి: గృహలక్ష్మి మంజూరు పట్టా అందజేస్తున్న సర్పంచ్, మాట్లాడుతున్న ఎంపీపీ మాలోత్ శకుంతల, తల్లాడ: చీరెలు అందజేస్తున్న సర్పంచ్ నాగేశ్వరరావు

కారేపల్లి, అక్టోబర్ 7: కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం ఇప్పుడు అభివృద్ధిలో దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నదని ఎంపీపీ మాలోత్ శకుంతల అన్నారు. శనివారం ఎంపీడీఓ కార్యాలయంలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు, గృహలక్ష్మి మంజూరు పట్టాలు, బతుకమ్మ చీరెలను మహిళలకు అందజేశారు. ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ నిలుస్తుందన్నారు. మన రాష్ట్రంలో ఉన్న ప్రజాసంక్షేమ పథకాలు దేశంలో మరెక్కడా లేవన్నారు. తెలంగాణలోని ప్రతి కుటుంబం ప్రభుత్వ ఫలాలను అందుకుంటుందన్నారు. కులమతాలకతీతంగా అన్ని వర్గాల్లోని పేదలకు కల్యాణలక్ష్మి ఆడపిల్లల పెళ్లిళ్లకు ఆర్థికంగా ఎంతో ఉపయోగపడుతోందని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చి మూడోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి కావటం ఖాయమన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ వాంకుడోత్ జగన్, వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, సర్పంచ్ ఆదెర్ల స్రవంతి, ఎంపీటీసీలు ఇమ్మడి రమాదేవి, జడల వసంత, శివరాత్రి పార్వతి, తహసీల్దార్ సురేశ్ కుమార్, ఎంపీడీవో ఎం చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

**పేరుపల్లిలో బతుకమ్మ చీరెల పంపిణీ**

కారేపల్లి, అక్టోబర్ 7: మండలంలోని పేరుపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో సర్పంచ్ అజ్మీర నాగేశ్వరరావు శనివారం మహిళలకు బతుకమ్మ చీరెలను పంపిణీ చేశారు. ప్రభుత్వం ఆడబిడ్డల ఆత్మగౌరవ పండుగ బతుకమ్మకు కానుకగా చీరలను అందజేయటం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భూక్యా నిరంజన్, వార్డు సభ్యుడు పెద్దబోయిన సురేశ్, రేషన్ డీలర్ వీరభద్రం, మహిళా సంఘం గ్రామ సమాఖ్య నాయకురాలు కుమ్మరికుంట్ల లక్ష్మి, గ్రామస్తులు మంగు భాను, అక్తర్ తదితరులు పాల్గొన్నారు.

**తల్లాడలో చీరెల పంపిణీ**

తల్లాడ, అక్టోబర్ 7: మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో ప్రభుత్వం దసరా కానుకగా అందిస్తున్న బతుకమ్మ చీరెలను ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు శనివారం మహిళలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ అన్ని వర్గాల ప్రజలను గౌరవిస్తూ వారి వారి పండుగలకు కానుకలు అందిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ మారెళ్ల మమత, ఎంపీటీసీ గోవిందు విజయమ్మ, ఎంఈవో దామోదరప్రసాద్, గ్రామ కార్యదర్శి వేణు, హైస్కూల్ ఇన్‌చార్జి హెచ్ఎం మాదినేని నర్సింహారావు, ఏఎన్ఎం, రేషన్ డీలర్ సూదా నాగేశ్వరరావు, మహిళలు పాల్గొన్నారు.

## దళితబంధుకు కుల ధ్రువీకరణ పత్రం చాలు



లబ్ధిదారులతో మాట్లాడుతున్న కలెక్టర్ గౌతమ్

తల్లాడ, అక్టోబర్ 7: సత్తుపల్లి నియోజకవర్గంలో దళితబంధు లబ్ధిదారులకు కులం సర్టిఫికెట్ ఉంటేచాలనీ కలెక్టర్ వీపీ గౌతమ్ సూచించారు. శుక్రవారం రాత్రి మండలంలోని కొడవటిమెట్ట (రెడ్డిగూడెం) గ్రామంలో దళితబంధు లబ్ధిదారుల పత్రాలను ఆయన పరిశీలించారు. అధికారులు, సర్పంచ్ బద్దం నిర్మలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కొంతమంది లబ్ధిదారులు ఆదాయ సర్టిఫికెట్లు పెడుతుంటే ఎక్కువ అవసరం లేదని, కులం సర్టిఫికెట్, రేషన్, ఆధార్‌కార్డు ఉంటే చాలని తెలిపారు. ఆయన వెంట ఆర్డీవో అశోక్ చక్రవర్తి, ఎంపీడీవో శ్రీదేవి, తహసీల్దార్ రవికుమార్, సర్పంచ్ బద్దం నిర్మల, నాయకుడు బద్దం కోటిరెడ్డి పాల్గొన్నారు.

## వన్యప్రాణుల రక్షణ ప్రతిఒక్కరి బాధ్యత



వన్యప్రాణుల వారోత్సవ ర్యాలీలో ఎఫ్ఆర్‌వో స్నేహలత, విద్యార్థులు

సత్తుపల్లి, అక్టోబర్ 7: వన్యప్రాణులను రక్షించడం ప్రతిఒక్కరి బాధ్యత అని ఎఫ్ఆర్‌వో స్నేహలత అన్నారు. శనివారం వన్యప్రాణుల వారోత్సవాల సందర్భంగా అటవీశాఖ ఉద్యోగులు, విద్యార్థులతో కలిసి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వన్యప్రాణులకు హాని తలపెట్టకుండా వాటిని కాపాడాలన్నారు. అడవిలో జీవించే వన్యప్రాణులను సంరక్షించాలంటే పెద్ద ఎత్తున అడవులు పెంచాలని అప్పుడే వన్యప్రాణాలు అడవుల్లో సురక్షితంగా జీవించగలుగుతాయన్నారు. కార్యక్రమంలో సెక్షన్ ఆఫీసర్ నర్సింహ, డీఆర్‌వో పిచ్చేశ్వరరావు, మదన్, మంగారావు, బీట్ అధికారులు, బేస్ క్యాంప్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు మండలంలో ఎమ్మెల్యే సండ్ర పర్యటన

సత్తుపల్లి, అక్టోబర్ 7: మండలంలోని పలు గ్రామాల్లో ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఆదివారం పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు యాగంటి శ్రీనివాసరావు తెలిపారు. ఉదయం 9 గంటలకు బేతుపల్లి, 10 గంటలకు తాళ్లమడ, 11 గంటలకు చెరుకుపల్లి, 11.30 గంటలకు కిష్టారం, 12 గంటలకు నారాయణపురం గ్రామాల్లో పర్యటిస్తారన్నారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## నేడు చెక్కుల పంపిణీ

వైరాటౌన్, అక్టోబర్ 7: స్థానిక ఎన్ఏఎస్ గార్డెన్‌లో ఆదివారం బీసీ, మైనార్టీ లబ్ధిదారులకు రుణాలు, కల్యాణ లక్ష్మి చెక్కులు, బతుకమ్మ చీరలను ఎమ్మెల్యే లావుడ్యారాములునాయక్ ఆదివారం పంపిణీ చేస్తారని కో ఆప్షన్ సభ్యులు షేక్ బీబాసాహెబ్ తెలిపారు. కార్యక్రమానికి నాయకులు, ప్రజాప్రతినిధులు, సకాలంలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## వైరా గ్రేట్ విజన్ క్లబ్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం




ఆర్థిక సాయం అందజేస్తున్న లయన్స్‌క్లబ్ ప్రతినిధులు

వైరాటౌన్, అక్టోబర్ 7: అనారోగ్యంతో బాధపడుతున్న వైరా గ్రామానికి చెందిన భూక్యా బుజ్జి వైద్య ఖర్చుల నిమిత్తం వైరా గ్రేట్ విజన్ అధ్యక్షురాలు పుండ్రు వరలక్ష్మి ఆధ్వర్యంలో పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, జీఎంటీ కోఆర్డినేటర్ పుండ్రు శ్యామ్‌బాబు, రూ.10వేలు అందజేశారు. కార్యక్రమంలో ఆరేస్ లగడపాటి ప్రభాకర్‌రావు, తోటకూర శ్రీకాంత్, వుయ్యూరు రామకృష్ణ, జాల మహాలక్ష్మి, కే గోపి, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేడు బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం



మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చిరంజీవి

కొణిజర్ల, అక్టోబర్ 7: మండలంలోని తీగలబంజర పంచాయతీ పరిధి మంగాపురం డీవీఆర్ ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం నిర్వహించే బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని పార్టీ మండల అధ్యక్షుడు వై చిరంజీవి పిలుపునిచ్చారు. శనివారం డీవీఆర్ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన మండల ముఖ్యనాయకుల సమావేశంలో చిరంజీవి మాట్లాడారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి మదన్‌లాల్ గెలుపే ధ్యేయంగా నిర్వహిస్తున్న ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమ్మేళనానికి ఎంపీ నామా నాగేశ్వరరావు, పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్, వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ మదన్‌లాల్, తదితరులు హాజరవుతారన్నారు. సమావేశంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఏలూరి శ్రీనివాసరావు, నాయకులు బోడపోతుల బాబు, డేరంగుల బ్రహ్మం, పాముల వెంకటేశ్వర్లు, చల్లా మోహన్‌రావు, చెరుకుమల్లి రవి, వడ్లమూడి శివ, మట్టా బాబు, బీ రాంలాల్, దావా విజయ్, కిలారు కిరణ్, చల్లగుండ్ల రమేశ్, షేక్ అఫ్జల్‌బీ పాల్గొన్నారు.

## గ్రామాల్లో దళితబంధు సర్వే



సత్తుపల్లి రూరల్: సర్వే నిర్వహిస్తున్న ఎంపీడీవో జయరామ్



పెనుబల్లి: దళితబంధు సర్వేను పరిశీలించిన ఏపీడీ

సత్తుపల్లి రూరల్, అక్టోబర్ 7: మండలంలోని సదాశివునిపాలెంలో ఎంపీడీవో జయరామ్ ఆధ్వర్యంలో శనివారం రెండో రోజు దళితబంధు సర్వే నిర్వహించారు. ప్రతి దళిత కుటుంబం ఇంటికి వెళ్లి వారి ధ్రువీకరణ పత్రాలను పరిశీలించారు. ఎంపీడీవో మాట్లాడుతూ ప్రతి దళిత కుటుంబం దగ్గరకు వెళ్లి సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏపీవో బాబూరావు, ఎంపీవో కృష్ణ, కార్యదర్శి ఉపేందర్, ఉపసర్పంచ్ కాలినేని వెంకటేశ్వరరావు, తుమ్మూరు దామోదరరెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

**పెనుబల్లిలో..**

పెనుబల్లి, అక్టోబర్ 7: మండలంలో దళితబంధు సర్వే శనివారం కొనసాగింది. మండలంలోని అధికారులు ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులతో కలిసి సర్వేలో పాల్గొని సిబ్బందికి సూచనలు, సలహాలు ఇచ్చారు. ఉప్పలచెలకలో డీఆర్‌డీఏ ఏపీడీ శిరీష పాల్గొని లబ్ధిదారుల వివరాలు సేకరించి దళితబంధు యూనిట్లు వివరాలు, లబ్ధిదారుల సమగ్ర నివేదికను పూర్తిస్థాయిలో జతపర్చాలని సిబ్బందికి సూచించారు. సర్వేలో ఎంపీపీ లక్కినేని అలేఖ్య, జడ్పీటీసీ చెక్కిలాల మోహన్‌రావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## సాంబను పరామర్శించిన మదన్‌లాల్



సాంబను పరామర్శిస్తున్న బానోత్ మదన్‌లాల్

కొణిజర్ల, అక్టోబర్ 7: మండలంలోని పల్లిపాడు గ్రామానికి చెందిన సాంబను శనివారం వైరా మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ వైరా నియోజకవర్గ అభ్యర్థి బానోత్ మదన్‌లాల్ శనివారం పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఆయన వెంట వైరా మున్సిపల్ వైస్‌చైర్మన్ ముళ్లపాటి సీతారాములు, దిశా కమిటీ సభ్యుడు కట్టా కృష్ణార్జునరావు, కౌన్సిలర్లు వనమా విశ్వేశ్వరరావు, ధనికుల వేణు, చల్లగుండ్ల నాగేశ్వరరావు, తడికళ్ల నాగేశ్వరరావు, ఇమ్మడి రామారావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాణాల వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షుడు మద్దెల రవి, మాదినేని దుర్గాప్రసాద్, ఏదునూరు శ్రీనివాసరావు, మర్రికంటి శివ, బోడపోతుల బాబు, మోటపోతుల సురేశ్, దాసరి శ్రీనివాసరావు, దొంతెబోయిన వెంకటేశ్వర్లు ఉన్నారు.

## అండర్-17 ఖోఖో విభాగంలో న్యూలిటిల్ ఫ్లవర్స్ విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న భూమేశ్వరరావు, కుర్రా సుమన్

వైరాటౌన్, అక్టోబర్ 7: రాష్ట్రస్థాయి అండర్-17 ఖోఖో విభాగంలో వైరా న్యూ లిటిల్ ఫ్లవర్స్ పాఠశాల విద్యార్థి అరవింద్ ఎంపికయ్యాడని పాఠశాల కరస్పాండెంట్ పోతినేని భూమేశ్వరరావు, కుర్రా సుమన్ తెలిపారు. శనివారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో అరవింద్ కుమార్‌ను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి, దేహదారుఢ్యానికి తోడ్పడతాయని, ప్రతిరోజు ఆటలు ఆడటం వల్ల మానసిక ఒత్తిడిని జయించవచ్చన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ షాజీమ్యాథ్యూ, ఏవో నర్సింహారావు, పీఈటీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## పెనుబల్లిలో పారిశుధ్య పనులు



పిచ్చిమొక్కలు తొలగిస్తున్న సిబ్బంది

పెనుబల్లి, అక్టోబర్ 7: పెనుబల్లి పంచాయతీ పరిధిలో శనివారం పారిశుధ్య పనులు చేపట్టారు. వీధుల్లో రోడ్ల వెంట చెత్తాచెదారాన్ని, తూటికాడలను తొలగించి డంపింగ్‌యార్డుకు తరలించారు. దోమల వ్యాప్తి చెందకుండా సిబ్బంది బ్లీచింగ్ చల్లించారు. కార్యక్రమంలో సర్పంచ్ తేజావత్ తావునాయక్, సిబ్బంది పాల్గొన్నారు.